క్లుప్తంగా

దసరా ముందస్తు సంబరాలు


నృత్య ప్రదర్శనలో విద్యార్థినులు

రుద్రవరం: మండల పరిధిలోని తువ్వపల్లె తిప్పమీదున్న ఏపీ మోడల్ స్కూల్‌లో శుక్రవారం దసరా ముందస్తు సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు నృత్య, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దసరా విశిష్టతను విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేశారు. కార్యక్రమంలో పీడీ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, ఎస్తేరు, జాయిసీ, వసుంధర, మధు, అనురాధ పాల్గొన్నారు.

అంతర్ జిల్లాల బదిలీలు చేపట్టాలి

గోస్పాడు: దసరా సెలవుల్లో టీచర్లకు అంతర్ జిల్లాల బదిలీలు చేపట్టాలని పీఆర్‌టీయూ జిల్లా నాయకుడు శ్రీనివాసరెడ్డి కోరారు. స్థానిక యూనియన్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్లకు జేఎల్ పదోన్నతులు కల్పించాలన్నారు. సమావేశంలో పీఆర్‌టీయూ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ దైవ చింతన అవసరం


మాట్లాడుతున్న అబ్దుల్ గఫార్

దొర్నిపాడు: ప్రతి ఒక్కరూ దైవచింతన అలవరుచుకుని శాంతియుతంగా జీవించాలని ఆటో యాత్రికుడు మద్రిపల్లె అబ్దుల్ గఫార్ సూచించారు. శుక్రవారం ఆయన కొండాపురం, భాగ్యనగరం, దొర్నిపాడు, బుర్రారెడ్డిపల్లె తదితర గ్రామాల్లో ఆటో యాత్ర నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించుకోవాలన్నారు.

15 నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

ఉయ్యాలవాడ: మండలంలోని ఇంజేడు గ్రామ చౌడేశ్వరి దేవి ఆలయంలో ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు దసరా ఉత్సవాల్లో భాగంగా దేవి శరన్నవరాత్రుల ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అర్చకులు అనంతయ్య తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 15న బాలాత్రిపుర సుందరి దేవి, 16న గాయత్రిదేవి, 17న అన్నపూర్ణాదేవి, 18న మహాలక్ష్మిదేవి, 19న లలితా దేవి, 20న సరస్వతి దేవి, 21న రాజరాజేశ్వరి దేవి, 22న దుర్గాదేవి, 23న మహిసాసురమర్దినిగా చౌడేశ్వరి దేవి నిజస్వరూపంతో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారన్నారు.

నంద్యాల చేరుకున్న యాత్ర


యాత్రకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

నంద్యాల(వ్యవసాయం): విశ్వహిందూ పరిషత్ స్థాపించి 60 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా భజరంగదళ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30న ప్రారంభమైన సౌర్య జాగారణ యాత్ర శుక్రవారం నంద్యాలకు చేరుకుంది. ఈ సందర్భంగా భజరంగదళ్ రాష్ట్ర కో కన్వీనర్ పోలేపల్లి సందీప్, కార్యకర్తలు యాత్రకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, రాష్ట్ర విద్యార్థి ప్రముఖ్ కమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బోడెమ్మనూరు విద్యార్థినుల ప్రతిభ


విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్‌ఎం

ఉయ్యాలవాడ: మండలంలోని బోడెమ్మనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు సుమలత, స్వాతి, శ్రీవిద్యలు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖరయ్య తెలిపారు. శుక్రవారం ఆయన పీఈటీ దాస్‌తో కలిసి విద్యార్థినులను అభినందించారు. సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ఈ నెల 12న కర్నూలు అవుట్ డోర్ స్టేడియంలో జరిగిన అండర్–14 షాట్‌పుట్, అండర్–17 హై జంప్, తాడాటలో తమ విద్యార్థినులు ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు.

చాగలమర్రి విద్యార్థులు..

చాగలమర్రి: ఈ నెల 9న నంద్యాలలో జరిగిన జిల్లా స్థాయి బేస్‌బాల్ పోటీలలో తమ విద్యార్థులు కె.లక్ష్మీనరసింహ్మ, సి.వసంత, స్టాండ్ బై కింద డి.ఈశ్వర్, కె.వైష్ణవి, పి.పండు, జెస్సీకళ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని స్థానిక జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం ఎం.కోటయ్య తెలిపారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు.

పేదల అభ్యున్నతే ధ్యేయం

- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి

నంద్యాల(సిటీ): పేదల అభ్యున్నతే తమ ధ్యేయమని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జగనన్న లేఅవుట్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు కట్టించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పేదల అభివృద్ధిని చూసి ఓర్వలేని టీడీపీ నాయకులు కోర్టులలో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. గతంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో గాంధీ నగర్ ప్రాంతంలో పేదలకు ఇంటి స్థలాలు ఇస్తుంటే టీడీపీ నాయకులు అడ్డు చెప్పారని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో బొగ్గులైన్ ప్రాంతంలో రోడ్లు వెడల్పు చేస్తుంటే టీడీపీ నాయకులు అభివృద్ధికి అడ్డుగోడలా నిలవడం శోచనీయమన్నారు. ఇచ్చిన హామీ మేరకు వారం క్రితం జగనన్న లే అవుట్‌లో చురుగ్గా రోడ్లు, విద్యుత్, నీటి సరఫరా పనులను చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, వైఎస్సార్‌సీపీ నాయకులు దేశం సుధాకర్‌రెడ్డి, అనిల్ అమృతరాజ్, మున్సిపల్ ఇంజినీర్ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో అన్ని వర్గాల్లో ఆనందం

జగనన్న పాలనలో అన్ని వర్గాల్లో ఆనందం నెలకొందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దేవనగర్–2లో పర్యటించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని వివరించి బుక్‌లెట్లను అందజేశారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కుల, మతాలకు అతీతంగా, రాజకీయాలకు తావు లేకుండా అందరికి పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఎన్నుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు మేస చంద్రశేఖర్, సాదిక్‌బాషా, నాయకులు అనిల్‌అమృతరాజ్, లక్ష్మీనారాయణ, కారురవికుమార్, కిరణ్, ముత్తయ్య, ఇమ్మానుయేల్, కరీముల్లా, మోహన్, సనత్, ఈశ్వర్, శ్రీను, అఖిల్, బాషా, జాకీర్‌హుస్సేన్, కో ఆప్షన్ సభ్యురాలు శోభారాణి, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


జగనన్న లే అవుట్‌లో అభివృద్ధి పనులపై చర్చిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

రూ.23.50 లక్షలతో సీసీ రోడ్లు, మురుగు కాలువలు

పట్టణంలోని 31వ వార్డులో రూ.23.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైన్లను ఎమ్మెల్యే శిల్పా రవి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 31వ వార్డు ప్రజలు సీసీ రోడ్లు, మురుగు కాలువల సమస్య ఉందని తన దృష్టికి తెచ్చారన్నారు. వాటి కోసం ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయించి సమస్యను పరిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్ మాబున్నిసా, కమిషనర్ రవిచంద్రారెడ్డి, వైస్‌చైర్మన్ పాంశావలి, వార్డు కౌన్సిలర్ అనురాధ, సచివాలయ కన్వీనర్ దాల్‌మిల్ అమీర్, మాజీ కౌన్సిలర్ పుల్లమ్మ, వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ జిల్లా అధ్యక్షుడు రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్లు, డ్రైన్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

హోంగార్డు కుటుంబాలకు అండగా ఉంటాం

బొమ్మలసత్రం: హోంగార్డు కుటుంబాలకు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి అన్నారు. అనారోగ్యంతో మృతిచెందిన హోంగార్డు రామచంద్రరాయ్ కుటుంబానికి ఆయన శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల హోంగార్డుల సహకారంతో రూ.2 లక్షల ఆర్థిక సాయమందించామన్నారు. ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, ఏఆర్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ ఉన్నారు.

భద్రత కోసమే తనిఖీలు

నంద్యాల(న్యూటౌన్): ప్రయాణికుల భద్రత కోసమే తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా రవాణా శాఖ అధికారి శివారెడ్డి తెలిపారు. శుక్రవారం నంద్యాల–కోవెలకుంట్ల రహదారిలో, నంద్యాల–ఆళ్లగడ్డ రహదారిలో తనిఖీలు నిర్వహించారు. 25 వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. ఆటోల్లో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ప్రయాణికులను ఎక్కించుకుంటే చర్యలు తప్పవన్నారు. తనిఖీల్లో రవాణా శాఖ అధికారులు జీటీ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నంద్యాల(అర్బన్): విద్యుత్ ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని విద్యుత్ ఏఈ రామయ్య తెలిపారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పరిశీలనకు హాజరుకండి

- రాజకీయ పార్టీల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్

నంద్యాల: ఈ నెల 16 నుంచే ప్రారంభమయ్యే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలన (ఎఫ్‌ఎల్‌సీ) పారదర్శకంగా నిర్వహించేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ కోరాచారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్‌పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు వచ్చిన 5,129 బ్యాలెట్ యూనిట్లు, 3,010 కంట్రోల్ యూనిట్లు, 4,930 వీవీ ప్యాట్లకు సంబంధించి ప్రతి ఈవీఎం మొదటి స్థాయి పరిశీలన చేపట్టడం జరుగుతుందన్నారు. ఈవీఎంలను అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా విభజించి సక్రమంగా పనిచేసే తీరును రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో పరిశీలించి సీల్ చేసి గోడౌన్లో భద్రపరుస్తామన్నారు. మళ్లీ ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే ఓపెన్ చేస్తామన్నారు. ఎఫ్‌ఎల్‌సీ సూపర్‌వైజర్‌గా జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, నోడల్ అధికారిగా డీఆర్‌ఓ పుల్లయ్య వ్యవహరిస్తారన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, డీఆర్‌ఓ పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్ బాషా, తెలుగుదేశం పార్టీ తరపున శివరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ పార్టీ తరపున అనిల్ అమృతరాజు, సీపీఎం ప్రతినిధి పూల నరసింహులు, సీపీఐ తరపున రంగనాయుడు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్

దర్గాలో ఎమ్మెల్యే పూజలు

నంద్యాల(వ్యవసాయం): గాంధీచౌక్‌లో వెలసిన శ్రీహజరత్ సయ్యద్ గులాబ్‌షా వలి దర్గా ఉరుసు మహోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. దర్గా నిర్వాహకులు ముతవల్లి సయ్యద్ గులాబ్ సాహెబ్, సయ్యద్ సాహెబ్‌లు ఎమ్మెల్యే శిల్పా రవికి స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి ఎమ్మెల్యే చాదర్ సమర్పించారు.


దర్గాలో ఫాతేహాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

బురదజల్లే ప్రయత్నం చేయొద్దు

- నీటిని ల్యాబ్‌లో పరీక్షించి నాణ్యత ఉంటేనే సరఫరా చేస్తాం
- టిడ్కో ఎస్‌ఈ నాగరాజు

ఆళ్లగడ్డ: టిడ్కో గృహాల వాసుల తాగు నీటి విషయంలో ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేయొద్దని టిడ్కో ఎస్‌ఈ నాగరాజు హితవు పలికారు. కొందరు ప్రతిపక్ష నాయకులు పచ్చ మీడియాను వెంట బెట్టుకుని టిడ్కో ఇళ్లు నిర్మిస్తున్న ప్రాంతాలకు వెళ్లి బురదనీరు సరఫరా చేస్తున్నారని ఆరోపించడంతో శుక్రవారం అధికారులతో కలిసి ఎస్‌ఈ మాట్లాడారు. టిడ్కో గృహాల నిర్మాణం, సౌకర్యాల కల్పనలో నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. చింతకుంట చెరువు నుంచి పంపింగ్ అవుతున్న నీటిని శుద్ధి చేయక ముందు బాటిల్‌లో తీసుకుని వీటిని ఎలా తాగుతారని ఆరోపించడం ఎంతవరకు సబబు అన్నారు. ప్రస్తుతం నిర్మించిన టిడ్కో గృహాలకు 5 లక్షల లీటర్ల నీరు సరిపోతుందని, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా 10 లక్షల లీటర్ల సామర్థ్యంతో ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. తాగు నీటితో పాటు వాడుక నీరు కూడా శుద్ధి చేసిన తర్వాతే సరఫరా చేస్తాన్నామన్నారు. శుద్ధి చేసిన నీటిని కర్నూలు మెడికల్ కళాశాల ల్యాబ్‌లో పరీక్షలు జరిపించి నాణ్యతలో ఏమాత్రం లోటు లేవని ధ్రువీకరణ పత్రం తీసుకున్న తరువాతే సరఫరా చేస్తామన్నారు. ఇందు కోసం ట్రైల్‌రన్ జరుగుతోందని, రెండు మూడు రోజుల్లో పనులు పూర్తి చేసి టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అప్పగిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, టిడ్కో డీఈ పవన్, ఏఈలు హరికృష్ణ, నాయక్ ఉన్నారు.


శుద్ధి చేయక ముందు, శుద్ధి చేసిన తరువాత నీటిని చూపుతున్న టిడ్కో ఎస్‌ఈ నాగరాజు

ఆకతాయికి ఐదు రోజులు జైలుశిక్ష

నంద్యాల(వ్యవసాయం): మహానందికి చెందిన ఆకతాయికి ఐదు రోజులు జైల్ శిక్ష విధిస్తూ సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ రామిరెడ్డిగారి రాంభూపాల్‌రెడ్డి శుక్రవారం తీర్పు చెప్పారని పోలీసు సిబ్బంది తెలిపారు. మహానంది దేవస్థానం ఆవరణంలో మహిళా భక్తుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని రేగటి వెంకటేశ్వరరెడ్డిపై స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేసి అతడిని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా విచారణ అనంతరం జైలు శిక్ష ఖరారు చేసినట్లు పోలీసులు తెలిపారు.

జనవరి వరకు సాగునీరు ఇవ్వాలి

నంద్యాల(అర్బన్): రబీలో పంటలకు జనవరి చివరి వరకు సాగునీరు ఇవ్వాలని వ్యవసాయ సలహా మండలి సభ్యులు కానాల కరీం, రాయమాల్పురం శ్రీనివాసులు కోరారు. స్థానిక ఏఓ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. అధ్యక్షులు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు.

రాయితీ విత్తనాల పంపిణీ

దొర్నిపాడు: రబీ సీజన్‌లో భాగంగా సాగు చేస్తున్న శనగ పంటకు 670 క్వింటాళ్ల విత్తనాలను 40 శాతం రాయితీతో పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయాధికారి సునీత తెలిపారు. శుక్రవారం వైఎస్సార్ రైతు భరోసా కేంద్రంలో మండల స్థాయి సలహా కమిటీ సమావేశాన్ని చైర్మన్ భూమా చెంచిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

మిరప పంట ధ్వంసం

దొర్నిపాడు: అన్నదమ్ముల పొలం భాగపంపకాల వివాదం ఓ కౌలురైతు పాలిట శాపంగా మారిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ తిరుపాల్ తెలిపిన వివరాలు.. గుండుపాపల గ్రామానికి చెందిన కౌలు రైతు కొండన్న చిన్న నాగరాజు నుంచి ఎకరం పొలం కౌలుకు తీసుకుని మిరప సాగుచేశాడు. భాగపంపకాల్లో ఆ పొలం తనకు వస్తుందని చిన్న నాగరాజు సోదరుడు నడిపి నాగరాజు, అతని కుమారుడు ఉసేని మిరప పంటను ట్రాక్టరుతో దున్ని ధ్వంసం చేశారు. దీంతో కౌలు రైతు కొండన్న తనకు రూ.40 వేలు నష్టం వాటిల్లిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నడిపి నాగరాజు, ఉసేనిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు


ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని మహిళకు వివరిస్తున్న ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి

ఆళ్లగడ్డ: ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కోట కందుకూరు గ్రామంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, విజయ డెయిరీ డైరెక్టర్ విజయసింహారెడ్డి, ఎంపీడీఓ మహబూబ్‌ఖాన్, గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి రాత్రి 10 గంటల వరకు పర్యటించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందుతున్న ప్రజా సంక్షేమ పథకాల అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వైస్ ఎంపీపీ దాదాఫీర్, సర్పంచ్ లక్ష్మీదేవి, నాయకులు రామకృష్ణ, కొలిమి బాషా, గోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రమణ, అంబారం ప్రసాద్, శేఖర్ తదితరులు ఉన్నారు.

పాఠశాలల రూపు రేఖలు మారాయి

శిరివెళ్ల: మన బడి నాడు–నేడుతో ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మారాయని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.75 లక్షలతో నిర్మించిన 3 అదనపు తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు ఉండేవికాదన్నారు. ప్రస్తుతం విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా తరగతి గదులు, ప్రహరీల నిర్మాణాలు చేపట్టామన్నారు. వేసవి సెలవులు ముగియకముందే విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫారం సరఫరా చేస్తున్నామన్నారు. విద్యను ప్రోత్సహించేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా అమ్మ ఒడి పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్‌బేగం, ఎంపీపీ నాయక్ వసీం, వక్ఫ్‌బోర్డు జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు బీ.అబ్దుల్ సలాం, సర్పంచు సాలమ్మ, ఉప సర్పంచు ఇంతియాజ్, స్టేట్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ హఫీజ్, దేవస్థానం చైర్మన్ తిమ్మరాయుడు, మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు ఇందూరి ప్రతాపరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు చీమల అనూష, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నరహరి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నజీర్, మండల ఆర్యవైశ్య సంఘం నాయకుడు వంకదార సుబ్బసత్యనారాయణశ్రేష్టి, వివిధ పంచాయతీల సర్పంచులు జింకల నాగన్న, పెద్ది రమణయ్య, దూదేకుల ఊశేనీబీ, మందాల శివారెడ్డి, రఘునాథరెడ్డి, ప్రసాదరెడ్డి, ఎంఈఓలు శంకరప్రసాదు, నాగార్జునరెడ్డి, హెచ్‌ఎం విజయకుమార్, రిటైర్డ్ ఎంఈఓ మహబూబ్‌బాషా పాల్గొన్నారు.


అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

విద్యారంగ సమస్యలపై పోరాటం

నంద్యాల(న్యూటౌన్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎస్‌ఎండీ రఫీ అన్నారు. పీడీఎస్‌యూ ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం స్థానిక కార్యాలయంలో యూనియన్ జెండాను ఆవిష్కరించారు.

పాఠశాలలను సీజ్ చేయాలి

నంద్యాల(న్యూటౌన్): టెన్త్, ఇంటర్, నకిలీ సర్టిఫికెట్లు సృష్టిస్తూ విద్యార్థులను మోసం చేస్తున్న పాఠశాలలను సీజ్ చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ అనుమతులు లేని ఒరియంటల్ ఒకేషనల్ సెకండరీ స్కూల్ బోర్డు ద్వారా టెన్త్, ఇంటర్ సర్టిఫికెట్లను సృష్టిస్తున్నారన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు పాఠశాలలను గుర్తించి సీజ్ చేయాలన్నారు.

దసరా మహోత్సవాలకు ఆహ్వానం



కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్, ఎస్పీ రఘువీర్‌రెడ్డిలకు ఆహ్వాన పత్రికలు అందజేస్తున్న ఈఓ డి.పెద్దిరాజు

శ్రీశైలంటెంపుల్: ఈ నెల 15 నుంచి 24వ తేదీ వరకు శ్రీశైలంలో జరుగుతున్న దసరా మహోత్సవాలకు హాజరుకావాలని శుక్రవారం నంద్యాలలో పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డిని శ్రీశైల దేవస్థాన కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ శామూన్, ఎస్పీ రఘువీర్‌రెడ్డిని, జేసీ టి.రాహుల్ కుమార్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. అలాగే రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిని దేవస్థాన పర్యవేక్షకులు మధుసూదన్‌రెడ్డి కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

దొర్నిపాడు: ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని చాకరాజువేముల గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. వైద్యులు నాగసాయి, రుహుల్లాఖాన్, శిరీష హాజరై 725 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శకుంతల, సొసైటీ చైర్మన్ భూమా చెంచిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు మోహన్‌నాయుడు, వాసుడు, తహసీల్దార్ జయప్రసాద్, ఎంపీడీఓ సుబ్బారెడ్డి, ఎంపీటీసీ షాజహాన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రభాకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

చింతలచెరువు గ్రామంలో..

చాగలమర్రి: మండల పరిధిలోని చింతలచేరువు గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ప్రత్యేక వైద్యులు ఎంవీ రాజ్యలక్ష్మి, చంద్రశేఖర్‌రెడ్డి, పి.అంజలి, పి.శివమోహన్ హాజరై చింతలచెరువు, కొలుములపేట గ్రామాలకు చెందిన సుమారు 412 మందికి వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. కొందరిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్కు ఆసుపత్రులకు రెఫర్ చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రషీదాబేగం ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ షేక్ బాబులాల్, పార్టీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు ఎద్దుల రాజేశ్వరి, ఎంపీడీఓ మహబూబ్ దౌలా, పంచాయితీ కార్యదర్శి స్వప్న, సర్పంచ్ మాధవి, ఉప సర్పంచ్ బత్తుల నాగరాజు, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి, మండల నాయకులు లక్ష్మీరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, తహసీల్దారు సుభద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

గోవిందపల్లెలో..


శిరివెళ్ల: మండలంలోని గోవిందపల్లెలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య వైద్య శిబిరం విజయవంతమైంది. స్పెషలిస్ట్ వైద్యులు హాజరై 650 మందికి వైద్య సేవలు అందించారు. 64 మందిని ఆరోగ్యశ్రీ ఆపరేషన్లకు రెఫర్ చేశారు. అంగన్‌వాడీ వర్కర్లు పౌష్టికాహార స్టాల్ ఏర్పాటు చేసి వాటి విలువలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద ఇందూరి ప్రతాపరెడ్డి, సర్పంచు మరియమ్మ, ఉప సర్పంచు ఇందూరి శేషారెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నాగేంద్ర, మండల వైద్యాధికారి విజయకుమార్, ఎంపీటీసీ స్వాతి, సీహెచ్‌ఓ రాంమోహన్‌రెడ్డి, వైద్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



చాకరాజువేముల వైద్య శిబిరంలో పేర్లు నమోదు చేసుకుంటున్న ప్రజలు, చింతలచెరువు వైద్య శిబిరంలో మహిళకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

చిత్రేనిపల్లెలో..

రుద్రవరం: మండల పరిధిలోని చిత్రేనిపల్లెలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. పలువురు వైద్యులు హాజరై చిత్రేనిపల్లె, హరినగరం గ్రామాల నుంచి వచ్చిన 771 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. 17 మందిని మెరుగైన వైద్యం కోసం నెట్ వర్క్ ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు ఆలమూరు పీహెచ్‌సీ వైద్యాధికారి అమర్నాథ్‌రెడ్డి తెలిపారు. శిబిరంలో తహసీల్దారు రవీంద్రప్రసాదు, ఎంపీడీఓ మధుసూదనరెడ్డి, చిత్రేనిపల్లె, హరినగరం గ్రామాల సర్పంచులు గుండా వరలక్ష్మి, నవరం కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.


చిత్రేనిపల్లెలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

కానాల గ్రామంలో ..

నంద్యాల(అర్బన్): మండల పరిధిలోని కానాల గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సర్పంచ్ బావమ్మ అధ్యక్షతన నిర్వహించారు. వైద్యులు 608 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ విజయశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ రంగారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు జగదీశ్వరరెడ్డి, ఎంపీడీఓ సుగుణశ్రీ, ఈఓఆర్‌డీ మహిధర్‌రెడ్డిలు పాల్గొన్నారు.